1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

## వృద్ధురాలి మెడలోంచి బంగారం చోరీ



**నవతెలంగాణ-బిచ్కుంద**

బస్సు ఎక్కుతుండగా వృద్ధురాలు మెడలో నుంచి ఐదు గ్రాముల బంగారు గుండ్లు అపహరణకు గురైన ఘటన బిచ్కుంద ఆర్టీసీ బస్టాండ్‌లో చోటుచేసుకుంది. జరిగింది. జుక్కల్ మండలంలోని పెద్దఎడ్గి గ్రామానికి చెందిన సాయవ్వ తన బంధువుల ఇంటికి వచ్చి బిచ్కుంద బస్టాండ్‌లో బుధవారం తన సొంత గ్రామానికి తిరిగి వెళ్లేందుకు బొరాద్ బస్సు ఎక్కుతుండగా తన మెడలోని ఐదు గ్రాముల బంగారు గుండ్లు అపహరణకు గురయ్యాయి. బస్సు ఎక్కిన తర్వాత తన మెడలోని గుండ్లు లేవని గమనించిన సాయవ్వ ఇంటికెళ్లాక కుటుంబ సభ్యులకు తెలిపారు. గురువారం తన కుమారుడితో కలిసి వచ్చిన సాయవ్వ బిచ్కుంద పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించి దొంగను పట్టుకుంటామని బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు.

## పరుగు పందెంలో విద్యార్థుల ప్రతిభ




**నవతెలంగాణ-భిక్కనూర్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పరుగు పందెం పోటీల్లో భిక్కనూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గోల్డ్ మెడల్-1, సిల్వర్ మెడల్-2, బ్రాంచ్-2 పథకాలు సాధించినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. 300 మీటర్ల పరుగు పందెం పోటీల్లో మధుప్రియ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు ఆయన తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో విజయం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషనల్ టీచర్ నరసింహారెడ్డి, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎన్‌టీఏను రద్దు చేయాలి

## నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం
- పలువురు నాయకులు అరెస్టు

**నవతెలంగాణ-డిచ్‌పల్లి/కామారెడ్డి/జుక్కల్**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) బోర్డ్‌ను రద్దు చేసి 24 లక్షల నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని (ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పిడిఎస్‌యూ) విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నీట్ విద్యార్థులకు మద్దతుగా గురువారం తెలంగాణ యూనివర్సిటీలో శాంతియుతంగా బంద్ నిర్వహించారు. దీంతో పోలీసులు తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాలలోనికి వచ్చి విద్యార్థి సంఘాల నాయకులను ఈడ్చుకుంటూ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న ఎన్‌టిఎ బోర్డ్‌ను వెంటనే రద్దు చేసి సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించి 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రధాని మోడీ, కేంద్ర విద్యశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పెదవి విప్పి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కేంద్రం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కాపాడి నీట్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించాలని సూచించారు. కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించి రీ - పరీక్షను నిర్వహించాలని కోరారు. అదేవిధంగా తప్పు చేసిన కోచింగ్ సెంటర్లపై శాశ్వతంగా నిషేధించాలని అన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలన్నారు. బాధిత నీట్ విద్యార్థులకు న్యాయం చేయకపోతే అడుగడుగునా కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకుంటాని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కార్య గణేశ్, ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ అధ్యక్షులు కొమిరే శ్రీశైలం, పిడిఎస్‌యూ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు అక్షయ్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు దినేష్, నాయకులు రాజేందర్, చిత్రూ, శివకుమార్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కామారెడ్డి :** నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా జరిగిన బందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే అత్యున్నతమైన పరీక్షగా నీట్ పరీక్షలు నిర్వహిస్తారని, అలాంటి పరీక్ష పేపర్లను ఎన్‌టిఎ నిర్లక్ష్యం వల్ల డబ్బులకు ఆశపడి 30 నుంచి 40 లక్షలకు అమ్ముకోవడం సరికాదన్నారు. 720 మార్కులకు గాను 720 మార్కులు 67 మందికి రావడం అందరినీ ఆశ్చర్యపరిచిందన్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహిస్తే బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకుండా పేపర్ లీకేజీ కారకులను రక్షించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. పేపర్ లీకేజీ వలన దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారన్నారు. నీట్ పరీక్షను, ఎన్‌టిఏను రద్దు చేయాలని హెచ్చరించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను, ఎన్‌టిఏను రద్దు చేసి సమగ్ర విచారణ చేసి లీకేజీ కారకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మణికంఠ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సురేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి భరత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉపాధ్యక్షులు సురేష్, బివిఎం నాయకులు కార్తిక్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**ఐక్య విద్యార్థి సంఘాల దేశవ్యాప్త బంద్ విజయవంతం**

**నిజామాబాద్ సిటీ :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాలుగా బంద్ విజయవంతమైనట్టు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం తెలిపారు. నీట్ ప్రశ్నపత్రాల అవకతవకలపై నెలరోజులపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేయడం విడ్డూరమని అన్నారు. ఈ సమస్యల్ని పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బంద్ అనంతరం నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమైన చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు అశ్రుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

**జుక్కల్ :** నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని, ఎన్‌టీఏ సంస్థను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో బంద్ పాటించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జుక్కల్ మండలాధ్యక్షులు షేక్ ఫిర్దోస్, నాయకులు జెనెద్, రాహుల్, సునీల్, షేక్ జామిల్, జాబీర్ విద్యార్థులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లి : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్‌ను వాహనంలో ఎక్కిస్తున్న పోలీసులు




కామారెడ్డి : విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన




జుక్కల్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

### దొడ్డి కొమురయ్య అమరత్వమే
## సాయుధ పోరాటానికి ఊపిరి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు
- దొడ్డి కొమురయ్య 78వ వర్థంతి సందర్భంగా నివాళి

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

దొడ్డి కొమురయ్య అమరత్వమే తెలంగాణ సాయుధ పోరాటానికి ఊపిరి పోసిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలియజేశారు. గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొట్ట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నవాబుకు అండగా ఉండి నిజాం నవాబుకు, దొరలకు, భూస్వాములకు అండగా నిలబడుతూ పేద ప్రజలను, రైతాంగాన్ని భూస్వాముల వద్ద వెట్టిచాకిరి చేయిస్తూ, నిర్బంధాన్ని ప్రయోగించడంతోపాటు పేద ప్రజల మాన, ధన ప్రాణాలను వారి జీవితాలతో ఆడుకుంటున్న సందర్భంలో వాటిని తట్టుకోలేక ప్రజల్లో తీవ్రమైనటువంటి అసంతృప్తి పెరిగి ఆంధ్ర మహాసభ పేరుతో కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాటం ప్రారంభమైందని తెలిపారు. ఆ పోరాటంలో అగ్రభాగాన ఉండి ప్రజలను సమీకరించి ప్రదర్శన నిర్వహిస్తున్న సందర్భంలో ఈ తిరుగుబాటును ఆణచి వేయటానికి ప్రదర్శనపై కాల్పులు జరపటం మూలంగా అందులో అగ్రభాగాన ఉన్న దొడ్డికొమురయ్య ప్రాణాలు కోల్పోవడం ఆయన స్ఫూర్తిగా రైతాంగ సాయుధ పోరాటం మరింత ఊపందుకొని వేలాది గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేయటంతో పాటు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచారని ఆయన అన్నారు. ఆయన పోరాటస్ఫూర్తితో నేటికీ కమ్యూనిస్టులు దున్నేవాడికే భూమి కావాలని భూ పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్‌రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, నాయకులు మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




నివాళులర్పించి నానాదాలు చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

## అన్ని తరాలకు స్ఫూర్తిదాయకం

- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- దొడ్డికొమురయ్య చిత్రపటానికి నివాళులు

**నవతెలంగాణ-కామారెడ్డి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్ని తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ సమాజం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ రైతాంగ సాయుద్ధ పోరాటంలో తొలి అమరుడుగా నిలిచారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజ హితం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రజిత, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

## రేపు పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు

- జిల్లా పశు వైద్యాధికారి రోహిత్ రెడ్డి

**నవతెలంగాణ-కామారెడ్డి**

శనివారం ప్రపంచ జోనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు ఇవ్వనున్నట్టు జిల్లా పశు వైద్యాధికారి రోహిత్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి పశువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని పేర్కొన్నారు. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే అత్యంత ప్రమాదకరమైన రేబిస్ వ్యాధికి మొట్టమొదటిసారిగా లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త టీకాను విజయవంతంగా వినియోగించిన తేదీని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జోనోసిస్ దినోత్సవం జరుపుకోనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి పట్టణాలలో పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు టీకాలను ఉచితంగా వేయనున్నట్టు పేర్కొన్నారు. పెంపుడు కుక్కల యజమానులు వారి పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయించుకోవాలని ఆ ప్రకటనలో కోరారు. కామారెడ్డి పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాల (వీక్లీ మార్కెట్లో) కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు శనివారం ఉదయం 10గంటల నుంచి వేయనున్నట్టు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పెంపుడు కుక్కల యజమానులు వినియోగించుకోవాలని కోరారు.

## ఐదు ఇసుక లారీలకు 35 వేల చొప్పున జరిమానా

**నవతెలంగాణ-బిచ్కుంద**

మండలంలోని మంజీర పరివాహక ప్రాంతమైన ఇసుక క్వారీ నుండి వే బిల్లులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఐదు ఇసుక లారీలను బిచ్కుంద గ్రామ శివారులో తహసిల్దార్ సురేష్ పట్టుకొని లారీకి 35 వేల చొప్పున జరిమానా విధించారు. విధించిన జరిమానా డబ్బులు వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్టు వివరించారు. బిల్లులు లేకుండా లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తే జరిమానాతో పాటు వాహనంపై కేసు నమోదు చేసి వాహనాల యజమానులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్టు వివరించారు. చెక్‌పోస్టును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు తహసిల్దార్ సురేష్ హెచ్చరించారు.

## జెడ్పీ చైర్మన్‌కు ఘన సన్మానం

**నవతెలంగాణ-ఎడపల్లి**

జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు పదవీ కాలం గురువారంతో ముగియడంతో కెసిఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెడ్పి చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. గురువారం నిజామాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కేసిఆర్ సేవాలాల్ నాయకులు రాచర్ల శేఖర్ రాజ్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, నీలంరెడ్డి, ప్రతివి రాజు తదితరులున్నారు.



# మండలాలకు ప్రత్యేక అధికారులు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

జెడ్పిటిసిల పదవీకాలం నేటితో ముగియ నుండడంతో మండల స్థాయి ప్రజా ప్రతినిధుల స్థానంలో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. జిల్లా ప్రజా పరిషత్ సిఈఓ బి. ఉష, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 27 మండలాలకు ప్రత్యేక జిల్లా అధికారులను నియమించారు. ఆర్మూర్ శ్రీనివాస్ డిసిఓ, బాల్కొండ షేక్. రసూల్‌బీ డిడబ్ల్యు ఓ, భీమ్‌గల్ విష్ణు వర్ధన్ రెడ్డి ఆర్ఎం సీడ్స్, బోధన్ చక్రవర్తి తరుణ్ -జిల్లా పంచాయతీ అధికారి, చందూర్ విజయ్ కుమార్ రాథోడ్-ఏడీ మైన్స్, ధర్పల్లి ఎం.శ్రీనివాస్ డిఎల్‌పిఓ. (నిజామాబాద్), డిచ్‌పల్లి పి.యోహన్ డిసి (లేబర్), ఇందల్వాయి-రంజిత్ రెడ్డి డిఎం మార్క్‌ఫెడ్, జక్రాన్‌పల్లి తిరుమల ప్రసాద్-డిడి ఎఫ్టిసి, కమ్మర్పల్లి సాయా గౌడ్-డి ఆర్‌డిఓ, కోటగిరి వి.సాయి బాబా-డిఎల్‌పిఓ (బోధన్), మక్లూర్ ముత్తెన్న-డివైఎస్ఓ, మెండోరా రాజనర్సయ్య-ఏడి ఫిషరీస్, మోర్తాడ్ ఎం.బి. మదు సూధన్-డి.హెచ్.ఎస్.ఓ, మోస్రా డి.రమేష్-ఈడి ఎస్సి. కార్పొరేషన్, మోపాల్-సురేష్ కుమార్ జీఎం డీఐసీ, ముప్కాల్ శ్రీనివాస్ ఏడి ఎస్ఎల్ఆర్, నందిపేట్ డాక్టర్ జగన్నాధ చారి -డివిఏహెచ్ఓ, నవీపేట్-మల్లికార్జున్ సీపీఓ, నిజామాబాద్ రాజేందర్ -పిడి మెప్మా, రెంజల్ వాజీద్ హుస్సేన్-జిల్లా వ్యవసాయ అధికారి, రుద్రూర్-శశికళ డిటిడిఓ, సిరికొండ-నాగోరావు డిఎండబ్ల్యుఓ, వేల్పూర్ కృష్ణ వేణి-డిఎండబ్ల్యుఓ, వర్ని రవీందర్-ఏపిడి డిఆర్‌డిఓ, ఎడపల్లి నంద కుమారి-డిడి డైరీ, ఏర్గట్ల ఎ.శివ కృష్ణ-డిఎల్‌పిఓ ఆర్మూర్ వారిని నియమించారు.

# ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ

**నవతెలంగాణ-కామారెడ్డి**

పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ముందు గల ఉన్న రోడ్డును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైల్వే బ్రిడ్జి నుంచి ఆసుపత్రి వరకు ఒకటే యూటర్న్ ఉండడంవల్ల అంబులెన్స్, ద్విచక్ర తదితర వాహనాలదారులకు ఇబ్బంది అవుతున్నందున ట్రాఫిక్ సమస్యను తలెత్తకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పీడ్ బ్రేకర్ ప్లాన్‌తో బారిగేట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పాత శివ కృష్ణమూర్తి, అంజల్ రెడ్డి, చాట్ల వంశీకృష్ణ, కోయల్కర్ కన్నయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**దేవునిపల్లి సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన చైర్ పర్సన్..**

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి ప్రజల విజ్ఞప్తి మేరకు డివైడర్ సెంట్రల్ లైటింగ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందు ప్రియ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేవునిపల్లి హైస్కూల్ నుండి దేవి విహార్ వరకు డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు రాత్రిపూట సైతం రోడ్ల వెంబడి వెళ్లేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉరుదొండ వనిత రవి, వార్డ్ కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి, పోలీస్ కృష్ణాజీరావు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

- సాలూరా తహసీల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల ధర్నా

**నవతెలంగాణ-బోధన్**

వికలాంగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవాధ్యక్షులు ఏషాల గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం సాలూర మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదుశాతం అవకాశం కల్పించాలని, ఉద్యోగాలలో ఐదు శాతం వాటా మంజూరు చేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీన పెన్షన్లు మంజూరు చేయాలని, వికలాంగులకు రూ.6000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగుడికి అంత్యోదయ కార్డు అందజేసి ప్రతి నెల 30కిలోల బియ్యాన్ని ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి. జిల్లా ఉపాధ్యక్షులు గైని రాములు, సాలూర మండలాధ్యక్షులు షేక్ నజీర్, సాలూర మండల కార్యదర్శి లక్ష్మణ్ సింగాడి, మండల కోశాధికారి పిల్లల చాందు, పల్లికొండ చింటూ, ప్రభావతి, నిర్మల, హైమాది బేగం, మైముదా, సిరిగిరి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న వికలాంగులు

## కల్వరాల్ శివారులో ఎలుగుబంటి సంచారం

- రైతుల ఆందోళన

**నవతెలంగాణ-సదాశివనగర్**

మండలంలోని కల్వరాల్ శివారులో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు రైతులు గురువారం తెలిపారు. దీంతో ప్రధానంగా రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పంటలు వేసే సమయం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెలుగుబంటిని పట్టుకుని ఇతర ప్రాంతానికి తరలించాలని రైతులు కోరుతున్నారు.

## పోచారం ప్రాజెక్టు పరిశీలించిన ఈకో ఫారెస్ట్ అధికారులు

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

మండలంలోని పోచారం ప్రాజెక్టును గురువారం ఈకో ఫారెస్ట్ అధికారి రజినీ నాయక్ పరిశీలించారు. ప్రాజెక్ట్ పోచారం ప్రాజెక్టుతో పాటు అతిథి గృహాలను ప్రాజెక్టు పరిసరాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోచారం ప్రాజెక్టును అభివృద్ధి పరిచేందుకు పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడానికి పరిశీలించినట్లు వారు పేర్కొన్నారు. పర్యాటకశాఖ తమకు పోచారం ప్రాజెక్టును అప్పగిస్తే టూరిజంగా అభివృద్ధి చేస్తామని వారు పేర్కొన్నారు. వారి వెంట డీఈఈ వెంకటేశ్వర్లు, మెదక్ జిల్లా అటవీశాఖ అధికారులున్నారు.

## త్రిపుల్ ఐటీకి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

**నవతెలంగాణ-రెంజల్**

బాసర త్రిబుల్ ఐటీకి ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు అక్షిత, కరీమా బేగం ఎంపికైనట్టు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం వారికి శాలువా కప్పి గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాం, చెన్నప్ప, మహేష్ అయేషా ఫాతిమా, ఉపాధ్యాయులు సంతోష్, సుష్మ, ఇర్ఫానజ్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సలహాలు, సూచనలివ్వాలి

- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి
- పంటలు పరిశీలన

**నవతెలంగాణ-మద్నూర్**

వ్యవసాయాధికారులు రైతులకు సలహాలు, సూచనలివ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని అవల్గావ్, మద్నూర్ గ్రామాల్లో వానాకాలంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంటలను పరిశీలించి సలహాలు, సూచనలు చేయాలని సూచించారు. అలాగే సాగు చేస్తున్న పంటలను ఎప్పటికప్పుడు సర్వే చేసి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఏడిఏ లక్ష్మి ప్రసన్న, మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓలు ప్రియాంక, భాజన్న, అవల్గం మద్నూర్ గ్రామాల వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

## సీనియర్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

**నవతెలంగాణ-మోపాల్**

మండలంలోని కంజర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సత్యనారాయణ కూతురు ఇటీవల కాలంలో మరణించినందున వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. సత్యనారాయణ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ యువ నాయకుడు బాజిరెడ్డి జగన్, మాజీ జెడ్పిటిసి కమల నరేష్, కంజర మాజీ ఎంపిటిసి భూమయ్య, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, శ్రీనివాసరావు, మోచ్చ శ్రీనివాస్, సుమన్, పాష, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిటిసికి సన్మానం


ఎంపిటిసిని సన్మానిస్తున్న నాయకులు

**నవతెలంగాణ - మాక్లూర్**

మండల కేంద్రంలోని 1వ ఎంపిటిసి సాయినేని వెంకటేశ్వర్ రావుకు గ్రామ కమిటీ, కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎంపిటిసి పదవి ముగిసిన సందర్భంగా సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి, ఆయన గ్రామానికి చేసిన సేవలను గుర్తించారు. ఆయన మరిన్ని పదవులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవి ప్రకాష్, మాజీ సర్పంచ్ రాజు, మైనార్టీ నాయకులు అలిమ్, కాంగ్రెస్ నాయకులు జైల్ సింగ్, రామ గౌడ్, ఆరిఫ్, రవి గౌడ్, అనిల్, ఉరడి సందీప్, రాజ్ మల్లయ్య, విడిసి అధ్యక్షులు నరేందర్, లక్ష్మన్, పట్నం సాయిలు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన మీదట గోడౌన్ లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## ప్రత్యేక పారిశుధ్య పనులు పరిశీలన

**నవతెలంగాణ-భీంగల్ రూరల్**


వనమహోత్సవం పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

మండలంలోని బడా భీంగల్ గ్రామంలో నర్సరీ, వన మహోత్సవం ప్లాంటేషన్ పిట్టింగ్ పనులు ఎంపిడీఓ సంతోష్ కుమార్ గురువారం పరిశీలించారు. బడా భీంగల్ గ్రామంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన సందర్భంగా రోగాలను నివారించడానికి నిలువ ఉన్న నీటిని తొలగించాలని, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులు దొడ్డికొమురయ్య



దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

**నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ**

సిపిఐ జిల్లా కార్యాలయంలో అమరులు దొడ్డి కొమురయ్య 76వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కె.భూమయ్య మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ ప్రాంత విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరులు దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమురయ్య పోరాటస్ఫూర్తితోనే పది లక్షల భూమి పంపకం జరిగిందని, వెట్టి చాకిరి నుండి వేలాది గ్రామాలు విముక్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ పోరాటంలో 4500 మంది సిపిఐ కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందని, వీరందరి పోరాటం మూలంగానే నాటి నైజాం పాలనలో ఉన్న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనం కావడం జరిగిందని అన్నారు. దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, కే.రాజన్న, సాయిలు, జనార్ధన్, ఆనంద్, రాధాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు ప్రకటన వెంటనే చేయాలి

- విహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి


మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి

**నవతెలంగాణ-నవీపేట్**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల, వితంతువు, వృద్ధులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులు, బీడీ కార్మికులకు పెన్షన్ పెంపు ప్రకటనను వెంటనే చేయాలని జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన పెన్షన్ పెంపు ప్రకటనను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే చేయాలని లేనియెడల ఆయన ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే దివ్యాంగులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రాజీవ్ గాంధీ నేషనల్ ఫెలోషిప్, నీట్ నుండి వయసు మినహాయించాలని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అన్ని ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ముందు నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మణికొల్ల గంగాధర్, పంతులు, లక్ష్మణ్, ప్రకాష్, సుమన్, రమణ, గంగా కిషన్, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, గ్రామ అధ్యక్షులు భూపాల్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పోచయ్య, లక్ష్మణ్, స్వామి, శ్రీశైలం, సంతోష్, రాములు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం తగదు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష

**నవతెలంగాణ-ఆర్మూర్**


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా యుద్ధప్రాతిపదికన పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారం తీరుపై స్థానిక రెవెన్యూ అధికారులతో సమీక్ష జరిపారు. ఆర్మూర్ మండలం పరిధిలో ఆయా మాడ్యూల్స్ లో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. ఒకింత ఎక్కువ సంఖ్యలో ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని గత నెల రోజులుగా సూచిస్తున్నప్పటికీ, వాటి పరిష్కారం విషయంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదని అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రికార్డుల ఆధారంగా దరఖాస్తులను వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని, స్పెషల్ డ్రైవ్ చేపట్టి పెండింగ్ దరఖాస్తులన్నింటిని క్లియర్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు బృందాలను నియమించుకుని క్షేత్రస్థాయి విచారణ జరపాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆర్డీఓ లాగిన్ కు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా నిశిత పరిశీలన జరపాలని ఆర్డీఓకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ


మెండోరా: ప్రత్యేక అధికారిని సన్మానిస్తున్న పలువురు


బాల్కొండలో..


మాక్లూర్‌లో..


డిచ్‌పల్లిలో..

**నవతెలంగాణ - మెండోర**

మండల ప్రజాపరిషత్‌ల పదవీకాలం జూలై 3తో ముగిసినందున తదుపరి పాలకవర్గం ఎన్నికయ్యేంత వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగనుంది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ చట్టంలోని ప్రత్యేక నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జి.రాజనర్సయ్య ఎడి (ఫిషరీస్) నిజామాబాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ఎంపిడిఓ ప్రత్యేక అధికారికి శాలువాతో సన్మానించి గౌరవప్రదంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఎంపిఓ సాయిలు, సీనియర్ అసిస్టెంట్ సురిత్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బాల్కొండ ప్రత్యేక అధికారిగా షేక్ రసూల్‌బి**

**బాల్కొండ:** ఎంపీపీ పదవి కాలం ముగియడంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రత్యేక అధికారిగా బిడబ్ల్యుఓ అధికారిని షేక్ రసూల్‌బిని నియమించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమె ప్రత్యేక అధికారినిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన రసూల్‌బిని అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరణ**

**మాక్లూర్:** ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా జే. ముత్తన్న బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడి పదవి కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించింది. మండల ప్రత్యేక అధికారిగా జిల్లా యువజన, క్రీడల అధికారి జె. ముత్తెన్న నియమితులయ్యారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాస్, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మోపాల్ మండల్ ప్రత్యేక అధికారిగా సురేష్ కుమార్**

**మోపాల్:** ఎంపీపీ, జెడ్పిటిసి పదవీకాలం ముగియడంతో మండలాలకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ నియమించారు. మండలానికి ప్రత్యేక అధికారిగా పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్‌ను నియమించారు. గురువారం మండల కార్యాలయంలో చార్జి తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లింగం నాయక్, సూపర్డెంట్ ప్రదీప్, ప్రియాంక, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా సాయగౌడ్**

**కమ్మర్‌పల్లి:** కమ్మర్‌పల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డిఆర్‌డిఓ సాయాగౌడ్ బాధ్యతలను స్వీకరించారు. మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనలోకి తీసుకురావడంతో మండల పరిషత్‌లను ప్రత్యేక అధికారులకు అప్పగించారు. అందులో భాగంగా కమ్మర్‌పల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డిఆర్డీవో సాయాగౌడ్‌ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నియమించారు. గురువారం సాయ గౌడ్ కమ్మర్ పల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా ఎంపీపీ చాంబర్ లో ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, మండల పరిషత్ సూపరింటెండెంట్ మైలారం గంగాధర్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. అనంతరం సాయగౌడ్‌ను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సదానంద్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, కమ్మర్‌పల్లి పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పిడి మెప్మా రాజేందర్ ప్రత్యేక అధికారిగా నియామకం**

**నిజామాబాద్‌రూరల్:** ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసి పదవీకాలం ముగియడంతో మెప్మా పీడీ రాజేందర్‌ను నిజామాబాద్ రూరల్ మండలానికి ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మధురిమ ప్రత్యేకాధికారి రాజేందర్‌ని శాలువా తో సన్మానించి ఆహ్వానించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మండల ప్రత్యేక అధికారిగా యోహన్ భాధ్యతల స్వీకరణ**

**డిచ్‌పల్లి:** నిజామాబాద్ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ యోహన్ మండల ప్రత్యేక అధికారిగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో భాధ్యతలను స్వీకరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. బుధవారంతో మండల ప్రజాపరిషత్‌కు అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రాదేశిక నియోజకవర్గం, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ కాలపరిమితి ముగిసినందున ప్రభుత్వం మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ఇన్చార్జీలుగా నియమించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మోపాల్‌లో..


కమ్మర్‌పల్లిలో..


నిజామాబాద్‌రూరల్ మండల కేంద్రంలో..

## జెడ్పీ చైర్మన్ పదవి కాలం పూర్తి


మాట్లాడుతున్న దాదన్నగారి విట్టల్ రావు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

దాదన్నగారి విట్టల్ రావు నిజామాబాద్ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా 5 సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా జెడ్పిలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. జెడ్పి సీఈఓ బి. ఉష, జెడ్పి కార్యాలయ సిబ్బంది, జిల్లా వెలమ సంఘం కార్యవర్గం, నాయకులు సన్మానించారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ జెడ్పి చైర్మన్ జిల్లా పరిషత్ నిర్వహణలో, అభివృద్ధిలో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల పదవీ కాలం చాలా సంతృప్తినిచ్చిందని, సహకరించిన జిల్లా యంత్రాంగానికి, జెడ్పి సీఈఓకి, జెడ్పి కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజాప్రతినిధుల సేవలు అభినందనీయం

- సన్మాన సభలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి


నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-బాల్కొండ**

గత ఐదు సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించిన బాల్కొండ నియోజకవర్గం ఎంపీపీ, జడ్పిటిసి ,ఎంపీటీసీల పదవీ విరమణ సందర్భంగా బాల్కొండ మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాలలో వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తమ పదవి కాలంలో సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే


పలువురు ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

ఐదుసంవత్సరాలుగా ప్రజాజీవితంలో ఉంటూ ప్రజా ప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించిన మండలానికి చెందిన జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జడ్పిటిసి సభ్యురాలు పెరుమండ్ల రాధా రాజా గౌడ్, ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి సుమన్, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఐదు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులుగా అందించిన సేవలను కొనియాడి అభినందించారు. అభివృద్ధిలో అన్ని రకాలుగా సహకరించి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మైలారం సుధాకర్, నోముల రజిత, దుబ్బాక సుప్రియ, బుస్సాపురం సుప్రియ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**


నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్ నగరంలోని కోట గల్లీలో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ.. భారత స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర పోరాటంలో ఒక ప్రతేక అధ్యాయం అని అన్నారు. అగ్గి పిడుగు, మన్నెం వీరుడు, తెలుగు జాతి పౌరుషన్ని ప్రపంచానికి చాటిన వీర కిషోరం మన అల్లూరి సీతారామరాజని, భారత మాత దాస్య శృంఖలాలను తెంచడానికి సాగిన సమరంలో తన ప్రాణాలను త్యాగం చేసి మన్యం ప్రజల మాన, ప్రాణ రక్షణకు తెల్లదొరలను ఎదురించిన వీరుడు మన అల్లూరి అని, ఆ మహావీరుడు గిరిజన జాతిని ఏకం చేసి అణగారిన గిరిజన జాతిలో విప్లవ చైతన్యాన్ని రగిలించి గెరిల్లా యుద్ధ నైపుణ్యాలను నేర్పించి బ్రిటిష్ సామ్రాజాన్ని గడ గడలాడించిన వీరుడని అన్నారు. ఆ మహావీరుడు గిరిజన జాతికే కాదు.. యావత్తు భారత దేశానికే ఆదర్శప్రాయం అని తెలిపారు. అటువంటి మహనీయున్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని సమాజంలో జరుగుతున్నా.. అన్యాయాలను ఎదురించే విధంగా, అవసరమైతే భారత దేశం (భారత మాత )కోసం ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ అల్లూరి సీతారామరాజు పోరాటాలకు గుర్తుగా 125వ జయంతి రోజు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో విగ్రహం కమిటీ అధ్యక్షులు అడ్వొకేట్ సుదర్శన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, శక్తి కేంద్ర ఇంచార్జి పల్నాటి కార్తీక్, హరీష్ రెడ్డి, ఆనంద్, పవన్ ముందడ, కృష్ణ, హరీష్, మురళి, సతీష్, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

- నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్



**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నగరంలోని 26, 46, 48 డివిజన్ల పరిధిలో 5.5లక్షల నిధులతో చేపట్టే కల్వర్టు పనులను నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. నగరంలో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ప్రారంభించిన పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వనిత, అక్బర్ హుస్సేన్, నాయకులు అరుణ్, రాము ఇంజినీర్ సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి ప్రజా వేదిక

**నవతెలంగాణ-మెండోర**

మండల స్థాయి ప్రజవేదిక శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వనజ గురువారం తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తేది : 24.06.2014 నుండి 04.07.2024 వరకు నిర్వహించిన 3వ విడత సామాజిక తనిఖీ గురించి మండల స్థాయిలో ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ పై ప్రజా వేదిక లో చదివి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, పోస్టల్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

## ఆరోగ్య సిబ్బందితో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న పలువురు

**నవతెలంగాణ-పోతంగల్**

ఆశా డే కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి అన్ని కార్యక్రమాలపైన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించి ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ మాసం డెంగ్యూ మాసమని, కావున సిబ్బంది అందరూ గ్రామాలలో విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమయపాలన పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అన్ని ఆన్‌లైన్ కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

- కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పద్మజ

**నవతెలంగాణ-వర్ని**

మండలంలోని పాతవర్ని గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి గానూ ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పద్మజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాలలో బిఏ ఈపిహెచ్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బిసిసీఏ కంప్యూటర్ సైన్స్, బోటని, జువాలజీ, కెమిస్ట్రీ, బీఎస్సీ, ఎంపీసీఎస్ మ్యాస్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్‌గల కోర్సులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళాశాలలో ఉచిత భోజనం, నోట్‌బుక్స్, యూనిఫామ్ నాణ్యమైన విద్యను అందించనున్నట్టు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9154102687 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.


లింగంపేట్: బాధ్యతలు స్వీకరించిన అధికారి


భిక్కనూర్‌లో...


మద్నూర్‌లో...


బిచ్కుందలో..

# బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు

- స్వాగతం పలికిన సిబ్బంది

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

ఇటీవల ఎంపీపీల పదవి కాలం ముగియడంతో వారి స్థానాల్లో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అందులో భాగంగా గురువారం పలు మండల కేంద్రాల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు.

**బాధ్యతలు చేపట్టిన మండల ప్రత్యేక అధికారి..**

**లింగంపేట్ :** లింగంపేట మండల ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజు బాధ్యతలు చేపట్టారు. మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను మండల అభివద్ధి అధికారి నరేష్‌ను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ అధికారులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజుకు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పవన్, జూనియర్ అసిస్టెంట్ మల్లేశం, రాజేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది తదితరులున్నారు.

**భిక్కనూర్ :** భిక్కనూరు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా షెడ్యూల్ కులాల అధికారి రజిత గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మండల ప్రత్యేక అధికారికి స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మద్నూర్ ప్రత్యేక అధికారిగా శ్రీనివాసరావు..**

**మద్నూర్ :** మద్నూర్ మండల ప్రత్యేక అధికారిగా కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు నియమితులయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణి, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, మండల గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

**నిజాంసాగర్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవనం, పండ్ల తోటల పెంపకం (హార్టికల్చర్, సేరికల్చర్) అధికారి విజయ్ భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అనంతరం నిజాంసాగర్‌లోని పల్లె ప్రకృతి వనాన్ని, నర్సరీని ఆయన పరిశీలించి తగు సూచనలు చేశాడు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, ఎంపీఓ యాదగిరి, రామ్ నారాయణ గౌడ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మండల ప్రత్యేక అధికారిగా జడ్పీసీఈఓ చందర్ నాయక్..**

**బిచ్కుంద :** బిచ్కుంద మండల ప్రత్యేక అధికారిగా జెడ్పి సీఈవో చందర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న విద్యార్థుల యూనిఫార్మ్ స్టిచ్చింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేకంగా పారిశుధ్యం, శానిటేషన్ అమ్మ ఆదర్శం పాఠశాలలు పరిశీలన, హరితహారంలో భాగంగా ప్లాంటేషన్, ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న కాంపౌండ్స్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి వెనుక పడకుండా చూస్తామన్నారు. ఆయన వెంట ఎండిఓ గోపాలకృష్ణ, ఎంపీడీవో మహబూబ్ అధికారులు ఉన్నారు.

**మండల ప్రత్యేకాధికారిగా సతీష్ యాదవ్..**

**సదాశివనగర్ :** మండల ప్రత్యేకాధికారిగా సతీష్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన భూగర్భజల ఏడీగా కామారెడ్డిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గైని అనుసూయ, ఎంపిడిఓ సంతోష్ కుమార్, నరెందర్ రెడ్డి, ఎపిఓ మధు పాల్గొన్నారు.

**ఉమ్మడి మండల ప్రత్యేకాధికారిగా సాయిబాబా..**

**కోటగిరి :** కోటగిరి ఉమ్మడి మండల ప్రత్యేక అధికారిగా డిఎల్పిఓ సాయిబాబా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. దీంతో సాయిబాబాకు ఎంపీడీవో మనోహర్ రెడ్డి, సిబ్బంది శాలువా, పూలబొకేతో స్వాగతం పలికారు. ఉమ్మడి మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సాయిబాబా పేర్కొన్నారు.

**మండల ప్రత్యేక అధికారిగా వీరస్వామి..**

**నాగిరెడ్డిపేట్ :** మండలం ప్రత్యేక అధికారిగా సీడ్ ఫామ్ ఏడిఏ వీరస్వామి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజధాని, ఎంపీడీవో పర్వన్న, సీనియర్ అసిస్టెంట్ రామ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

**మండల ప్రత్యేకాధికారిగా అంబాజీ**

**పిట్లం :** మండల పరిషత్ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజీని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ఆయా శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధికి ఆకాంక్షిస్తూ బాధ్యతలు నిర్వర్తిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఉపాధిహామీ ఏపిఎం శివ, సూపరింటెండెంట్ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.


సదాశివనగర్‌లో...


కోటగిరిలో...


నాగిరెడ్డిపేట్‌లో...


పిట్లంలో...

## పోచారం ప్రధాన కాలువపై నిర్మిస్తున్న బ్రిడ్జి స్లాబ్ పనులు పూర్తి


పనులను పరిశీలిస్తున్న డీఈఈ వెంకటేశ్వర్లు

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

మండలంలోని లింగంపల్లి కలాన్‌లో పోచారం ప్రధాన కాలువపై ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జి పనులకు స్లాప్ పనులు పూర్తయినట్లు ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్లాబ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని ఆయన కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## మహంకాళి బోనాల పండగ ఉత్సవాలను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఈవో, నాయకులు

**నవతెలంగాణ-దోమకొండ**

మండల కేంద్రంలోని చముండేశ్వరి ఆలయంలో మహంకాళి బోనాలు పండగ ఉత్సవాలపై గ్రామపెద్దలు, ఆయా పార్టీల నాయకులు ఆలయం ఈవో ప్రభు ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ప్రభు మాట్లాడుతూ.. దోమకొండ గ్రామంలో ఈ నెల 21వ తేదీన మహంకాళి అమ్మవారి బోనాల పండగ నిర్వహణ ఉత్సవ కమిటీ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించామని, 7 వ తేదీ ఆదివారం కమిటీ ఏర్పాటు చేసి మహంకాళి బోనాల పండగను వైభవంగా జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత రెడ్డి, రావులపల్లి నర్సరెడ్డి, నర్సయ్య, నల్లపు శ్రీనివాస్, ఆలయం మాజీ అధ్యక్షులు శేఖర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ సర్క్యూలర్‌ను వెంటనే ఉపసంవరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షులు సురేష్ గొండ


ప్రాజెక్టు డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-పిట్లం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 3న మెమోనెంబర్ 1334/ఐసిడిఎస్ - 2024న విడుదల చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు సురేష్ గొండ గురువారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 5న గత ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 10 ప్రకారం 2024 ఏప్రిల్ 30 నాటికి 65 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్మెంట్స్, బెనిఫిట్స్ కింద అంగన్వాడి టీచర్లకు లక్ష, ఆయాలకు 50వేలు అందజేస్తామని రాష్ట్రవ్యాప్తంగా 65 సంవత్సరాలు నిండిన వారి వివరాలు తక్షణమే సేకరించాలని ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్న అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, పాత జీవోలను ముందుకుతెచ్చి అమలు చేయాలనడం బాధాకరమన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విజయ, సరిత, జయప్రద, భాగ్యలక్ష్మి, భారతమ్మ, రమాదేవి, అనసూయ, ఎలిజబెత్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా అరుణ


అరుణను సన్మానిస్తున్న పలువురు

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు, టిపిసిసి మహిళ అధ్యక్షురాలు సునీతరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన చిటిమేల అరుణకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమించి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ పాత జ్ఞానేశ్వరి నియామకపత్రాన్ని అందించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తెలిపారు. నియామకపత్రాన్ని అందుకున్న అరుణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం స్థానిక ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో దొంగతనం


బీరువాను పరిశీలిస్తున్న ఎస్సై

**నవతెలంగాణ-గాంధారి**

మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో వడ్ల కమ్మరి గల్లీలో గల కంకంటి కవిత బుధవారం ఉదయం తన ఇంటికి తాళం వేసి ఫంక్షన్ నిమిత్తం తన బంధువుల గ్రామమైన ముదేల్లికి వెళ్లారు. గురువారం ఉదయం పక్కింటి వారు కవితకు ఫోన్ చేసి 'మీ ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో దొంగలు పడినట్లు అనుమానం ఉంది.' అని కవితకు తెలవగా వెంటనే ఆమె తన ఇంటి వద్దకు వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి తన ఇంట్లో గల 1.2 తులాల బంగారం, 5 తులాల వెండి నగదు పోయినట్టు కవిత ఫిర్యాదు చేసింది. దీంతో ఎస్.ఐ ఆంజనేయులు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసి క్లూస్ టీంతో పరిశీలించారు.

# రైతుభరోసాపై సలహాలు, సూచనలు స్వీకరణ


మాట్లాడుతున్న పలువురు

**నవతెలంగాణ-రెంజల్**

రైతు భరోసా పథకంపై రైతుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించినట్లు మండల వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని దూపల్లి రైతు వేదికలో సింగిల్ విండో చైర్మన్ శేషు గారి భూమారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రైతుల సలహాలు సూచనలను తెలుసుకొని సంబంధిత అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కాశం సాయిలు, ధనుర్ గంగాధర్, చిట్టి, గంగారం, సీఈఓ జీవన్ రెడ్డి, రైతులు బాబన్న, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**10 ఎకరాలలోపు రైతులకు వర్తింప చేయాలి..**

కనీసం 10 ఎకరాలలోపు రైతులకు మాత్రమే రైతు భరోసా పథకాన్ని వర్తింప చేయాలని స్థానిక రైతులు స్పష్టం చేశారు. గురువారం రెంజల్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన రైతుబంధు పథకంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీనితోపాటు, కౌలు రైతులకు సైతం రైతుబంధు పథకాన్ని వర్తింపజేయాలని వారు కోరారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లించేవారికి ఈ పథకం ఇవ్వకూడదని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ప్రకటించాలని, వరి పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని రైతుల కోరారు. కౌలు రైతులకు అదనంగా రైతుబంధు పథకం వర్తింపచేయాలని వారన్నారు. ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులకు రైతుబంధు తప్పనిసరిగా ఇవ్వాలని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సమావేశంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మొహీనుద్దీన్, పాలకవర్గ సభ్యులు అగ్గు నారాయణ, చంద్రకళ, సాయిలు, సాయమ్మ, సీఈఓ రాము, రైతులు సాయిలు, బుజ్జి, సురేష్ పాటిల్ , మొనాజీగారి నాగిరెడ్డి, ఖలీద్, వెంకట్ రెడ్డి, గాండ్ల అశోక్, ప్రభాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ ప్రశాంతం


బోధన్: నాయకులను ఈడ్చుకెళ్తున్న పోలీసులు


గాంధారి: బంద్‌లో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు

- విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**బోధన్ :** విద్యార్థి సంఘాల పిలుపు మేరకు గురువారం దేశ వ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. విద్యార్థి సంఘాల డిమాండ్ మేరకు ప్రయివేటు విద్యా సంస్థలు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నాయి. పలువురు విద్యాసంస్థల నాయకులు ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించడానికి ప్రయత్నించారు. దాంతో బోధన్ పట్టణ సీఐ వీరయ్య రాకాసిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) వద్ద, ఆజంగంజ్ హైస్కూల్ వద్ద విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నీట్ ప్రశ్నపత్రాల లీక్ జరిగిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తక్షణమే దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సంజయ్, మంగేష్, సాయికుమార్, అంజలి, శివాజీ, రాజు, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

**లింగంపేట్ :** మండలంలోని అన్ని పాఠశాలలను, కళాశాలలను ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అనంతరం నీట్ ప్రశ్నాపత్రం లీకేజిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుప్పల రాజు, ఉపాధ్యక్షులు రామగౌడ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, లింగంపేట్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఖయ్యుమ్, రియాజ్, వేణు విద్యార్థులు పాల్గొన్నారు.

**భిక్కనూర్ :** ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన పాఠశాలల బంద్ మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని అన్నారు. ఫీజుల నియంత్రణ, నీట్ పరీక్ష, విద్యావ్యవస్థ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నవదీప్, ప్రదీప్, విష్ణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

**గాంధారి :** వివిధ విద్యార్థి సంఘాల బంద్ పిలుపు మేరకు గాంధారి మండలంలోని అన్నీ పాఠశాలలను, కళాశాలలను మూసి ఉంచారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజిపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సర్దార్ నాయక్, మండల అధ్యక్షులు రహమత్, ఉపాధ్యక్షులు గుర్రం మోహన్, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మోజీరం, మండల యూత్ ఉపాధ్యక్షులు జువ్వాడి వినయ్ కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**వర్ని :** దేశవ్యాప్తంగా నీట్, ఎన్ఈటీ పేపర్ లీకేజీ చేసిన వారిని శిక్షించాలని పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు వర్ని, మోస్రా మండలంలో పాఠశాలతో పాటు కళాశాలలను బంద్ చేశారు. బంద్‌లో భాగంగా విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు కార్తీక్, గోపాల్ మాట్లాడుతూ.. మోడీ సర్కార్‌ను విద్యార్థుల భవిష్యత్తుపై నిలదీస్తే అక్రమంగా అరెస్టులు చేయించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వృద్ధులకు ఆధ్యాత్మిక చింతన కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని అంకాపూర్ లాలన వృద్ధాశ్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు ఆధ్యాత్మిక చింతన కార్యక్రమంలో భాగంగా వారికి ఆత్మ స్థైర్యం, భక్తి మార్గం అలవర్చుకొనుట గురించి సర్వ సమాజ్ అధ్యక్షులు రెడ్డి ప్రకాష్ చాలా సరళంగా వివరించారు. ఓంటరితేనానికి గురికావొద్దని ఐదు నిమిషాలు ధ్యానం చేయించారు. అక్కడి వృద్ధుల చిన్న చిన్న సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని నోట్ చేసుకొని మరో కార్యక్రమంలో దానిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు రజనీష్ కిరాడ్, పుష్పాకర్ రావు, సురేష్, రాధాకిషన్, కార్యదర్శి రాస ఆనంద్,కోశాధికారి పిట్ల శశిధర్, లాలన వృద్ధాశ్రమం, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీటీసీలకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్



ఎంపీటీసీలను సన్మానిస్తున్న పలువురు

ఆలూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఐదు సంవత్సరాలు ఎంపీటీసీలుగా బాధ్యతలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన మండల వైస్ ఎంపీపీ మోతే భోజకాల చిన్నారెడ్డి, ఎంపీటీసీ మర్కంటి లక్ష్మీ మల్లేష్ గ్రామ కార్యదర్శి రాజలింగం ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజీ శ్రీనివాస్, ఐకెపి మనోహర్, లైన్మెన్ శివ, కారోబర్ సంతోష్. ఉపాధి హామీ పోశెట్టి, మాజీ వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా కొప్పు రాజేందర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



నియామకపత్రం అందజేస్తున్న పలువురు

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా కొప్పు రాజేందర్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు దత్తాత్రేయ గౌడ్ తలిపారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం. జిల్లా అధ్యక్షులు బట్టి దత్తాద్రి గౌడ్, జిల్లా చైర్మన్ డాక్టర్ సుధాకర్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా విచ్చేసిన నేషనల్ జనరల్ సెక్రెటరీ మామిడాల మనోహర్ సౌత్ ఇండియన్ చైర్మన్ గంప హనుమ గౌడ్, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ చేతుల మీదుగా జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొప్పు రాజేందర్ ముదిరాజ్‌ను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ నియమిత పత్రాన్ని గుర్తింపు కార్డును అందజేశారు. ఈ సందర్భంగా కొప్పు రాజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికి అందే విధంగా మానవ హక్కుల పరిరక్షణ కొరకు అణగారిన వర్గాల ప్రజల కొరకు నిరంతరం కష్టపడుతూ ప్రభుత్వానికి. అధికారులకు సహకారంగా ఉంటూ చట్టాల పరిరక్షణ మానవ హక్కుల కొరకు ఎటువంటి స్వార్థం లేకుండా అంతకరణ శుద్ధితో పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ డాక్టర్ ఎన్ రామ గౌడ్, సుర్బిర్యాల ప్రసాద్, బోధన్ కాంటెస్సీ చైర్మన్ సాయి సుభాష్, మండల చైర్మన్ లు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేకాధికారిగా విష్ణువర్ధన్



ప్రత్యేకాధికారికి అభినందనలు తెలుపుతున్న పలువురు అధికారులు

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ మండల ప్రత్యేక అధికారిగా విష్ణువర్ధన్ పదవి బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ అధ్యక్షుడి పదవి ఈనెల 3తో ముగియడంతో విష్ణువర్ధన్ మండల ప్రత్యేకాధికారిగా విష్ణువర్ధన్‌ను నియమించడంతో గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓ గంగా మోహన్, ఏపీ నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని విష్ణువర్ధన్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన అక్షర



అక్షరను సన్మానిస్తున్న జాగృతి సభ్యులు

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన అక్షరని అభినంధించిన నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ భారత్ జాగృతి సభ్యులు అక్షరకి అభినందనలు తెలియజేషి ఘనంగా సన్మానించారు. రాబోవు కాలంలో ఇలాగే బాగా చదువుకుని ఉన్నత స్థానంలో ఉండాలని రూరల్ జాగృతి కన్వీనర్ మల్లెల సాయి తెలిపారు కార్యక్రమంలో రాహుల్, సుమన్, ప్రేమ్, భరత్, భాను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

- అధికారుల నిర్లక్ష్యమే కారణం..?

నవతెలంగాణ-డిచ్‌పల్లి



యువకుడి మృతదేహం

కొందరి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం గాల్లో కలిసిపోయింది. స్థానికంగా విద్యుత్ శాఖ అధికారి లేకపోవడంతోనే ఈ సంఘటన చోటుచేసుకుని ఉంటుందని, వారు స్థానికంగా ఉంటే ఈ పరిస్థితులు రాకపోయేవని పలువురు పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లవెల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన ఓడిగే పరమేశ్వర్ (38) అనే యువకుడు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి గురువారం మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు పరమేశ్వర్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు మరమ్మత్తులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. గ్రామ శివారులోని ఓ ట్రాన్స్ ఫార్మర్ వద్ద జంపర్ కట్ కావడంతో జంపర్ వేయడానికి వెళ్లిన పరమేశ్వర్ ట్రాన్‌ఫార్మర్ ఆఫ్ చేసే క్రమంలో 11కే.పి విద్యుత్ హ్యాండిల్‌కు తగిలి ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో పరమేశ్వర్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పరమేశ్వర్ మృతికి విద్యుత్‌శాఖ నిర్లక్ష్యమే కారణమని, అయన కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు, బంధువులు, నల్లవెల్లి, గౌరారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

## ఎంపీటీసీల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-భీంగల్

రాష్ట్రవ్యాప్తంగా గత ఆరు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న ఎంపీటీసీల వేతనాలను వెంటనే చెల్లించాలని మెండోరా ఎంపీటీసీ ఆరే లావణ్య రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమంలో పాలుపంచుకుంటున్న ఎంపీటీసీలు మండల పరిషత్ ద్వారా చేసిన పనుల బిల్లులను కూడా వెంటనే చెల్లించాలని అలాగే ఆరు నెలల నుండి రావలసిన వేతనాలను కూడా వెంటనే అందించాలని కోరారు.

# త్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

- అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-విలేకరుల బృందం



రక్షిత



అక్షయ

**బాల్కొండ :** ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.8 జీపిఏ గ్రేడ్ సాధించిన మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని మాసం రక్షిత త్రిపుల్ ఐటీ బాసరకు ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ గురువారం తెలిపారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థినికి త్రిపుల్ ఐటీ ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినినీ అభినందించారు.

**ముప్కాల్:** బుధవారం విడుదలైన 'ఆర్జీయూకేటీ' ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ఎనిమిది మంది పాఠశాల విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత ప్రధానోపాధ్యాయులు ఎం.గంగారం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల పేర్లను ఈ సందర్భంగా వివరించారు. సిహెచ్.రచన, ఎం.అక్షయ, ఎస్.వైశాలి, బి. అభినయ, ఏ.వైశాలి, టీ.కార్తికేయ చారి, పి.ప్రశాంత్, ఎం.రచన్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గంగారాం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ప్రభుత్వ కళాశాల భీంగల్ విద్యార్థికి విట్ చెన్నైలో అర్హత**



భీంగల్ : విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**భీంగల్:** పట్టణ కేంద్రంలోని లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సీఇసి చదివిన విద్యార్థి అడెల్లి నిఖిల్ విట్ (వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ చెన్నై) నందు బి.కామ్. ఆనర్స్ విభాగంలో అర్హత సాధించి కళాశాలను జిల్లాస్థాయిలో మొట్టమొదటి స్థానంలో నిలిపారు. నిఖిల్ ఇంటర్ సిఇసి గ్రూప్‌లో 1000 మార్కులకు గాను 909 మార్కులు సాధించి సిఇసి గ్రూప్‌లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కీర్తిప్రతిష్ఠలను అందించటమే కాకుండా విట్ చెన్నై నందు అర్హతను సాధించి కళాశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిల్వటం చాలా సంతోషకరమని ప్రిన్సిపల్ డాక్టర్స్ చిరంజీవి అన్నారు. ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రయివేటు కళాశాలకు దీటుగా విద్యను అందించడంలో ఏమాత్రం తీసిపోకుండా ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా నిఖిల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వురుమల్ల కృష్ణదాస్, మండలోజు. నర్సింహస్వామి, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ నక్క. జాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాడాలి

- బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుందాం
- భూమి కోసం, భుక్తి కోసం జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటం
- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు రామకృష్ణ పిలుపు

నవతెలంగాణ-సిరికొండ



సిరికొండ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

దొడ్డి కొమరయ్య పోరాటా స్ఫూర్తితో విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకుందామని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు రామకృష్ణ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో భూమి, భుక్తి,విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సభను సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగింది. ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు కిషోర్, అనిస్, మల్కి లింబాద్రి, ఎస్. కిషోర్, కట్ట రాములు, గుద్దేటి ఆశన్న,పెద్ద రాజగౌడ్, మార్క్స్, ఎస్ రాజేశ్వర్, కట్ట పొట్టేన్న, ఐనల రాజన్న, సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

**కంఠేశ్వర్:** స్వతంత్ర సమర యోధులు, మన్యం వీరులు అల్లూరి సీతారామ రాజు జయంతి సందరంగా నిజామాబాద్ నగరంలోని కోటగల్లిలోని విగ్రహానికి పూలమాలా వేసి నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రజలకవిముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సమాజాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి, మత్తు పదార్థాలపై పోరాటం చేయలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ధర్మపురి, నాయకులు సుదర్శన్, రాజేశ్వర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 2024 -25 సంవత్సరానికి గాను రెండో విడతలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, కోఫా, వెల్డర్ కోర్సులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు https: I.T.I telangana jov.in వెబ్ సైట్ ద్వారా ఈనెల 4 నుండి 15 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు కింది 9494560090, 99088 99127 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## విద్యార్థి సంఘాల దేశవ్యాప్త బంద్ విజయవంతం



పోలీస్‌స్టేషన్‌వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాలుగా బంద్ విజయవంతం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. నీట్ ప్రశ్న పత్రాల అవకతవకలపై నెలరోజులపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేయడం విడ్డూరమని అన్నారు నీట్, నెట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారంలో పెద్ద మాఫియా దాగి ఉందని, కేంద్ర ప్రభుత్వం దోషులను తప్పించడం కోసమే దున్నపోతు మీద వర్షం కురిసినట్టు పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అన్నారు. పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, నీట్, ఎన్‌టీఏలను రద్దుచేసి పరీక్షల్ని రీ కండక్ట్ చేయాలని, దోషులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసి 24 లక్షల మంది విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని అన్నారు ఈ సమస్యల్ని పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం ను హెచ్చరించారు. బంద్ అనంతరం నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామ్యమైన చర్య అని ఖండించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి బోడ. అనిల్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు అశ్రుద్దిన్, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యు ఐ, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఏఐపిఎస్యు, పిడిఎస్యు సంఘాల నాయకులు మహేష్, సందీప్, కుషాల్, మైపాల్, సునీల్, నజీర్, నిఖిల్, గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## హాకీ ఇండియా సెకండ్ జూనియర్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్షిప్‌కు ఐదుగురు క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా నుండి ఐదుగురు క్రీడాకారులు హాకీ ఇండియా సెకండ్ జూనియర్ మెన్ అండ్ ఉమెన్ సౌజన్ చాంపియన్షిప్ 2024 కు ఎంపిక అయ్యారని నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి గురువారం తెలిపారు. గత నెల 3న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరిగిన రెండవ హాకీ ఇండియా జూనియర్ మెన్ అండ్ ఉమెన్ సౌత్ జోన్ హాకీ నేషనల్ సెలక్షన్స్‌కు జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారని పేర్కొన్నారు. అందులో అక్షయ, శ్రీజ, రాజశ్రీ, నితిన్, మనోజ్ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యారని చెప్పారు. ఈ టోర్నమెంట్ కడపలో ఈనెల 10 నుండి 17 వరకు జరుగుతుందని తెలిపారు. వీరు శుక్రవారం హైదరాబాదు నుండి కడపకు బయలుదేరడం జరుగుతుందన్నారు. టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచి నిజామాబాద్ జిల్లాకు తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా వీరిని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, కోశాధికారి పింజ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ విద్య సాగర్ రెడ్డి, రిటైర్డు హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజు, సంయుక్త కార్యదర్శులు ఎండి జావిద్, ఎండి ఆరిఫ్, చిన్నయ్య, ఈసీ మెంబర్స్ సీనియర్ హాకీ క్రీడాకారులు, నాగేష్, సంతోష్ ఠాకూర్, సుధీర్, కత్తి శీను, నవనీత్, జిమ్మి రవి వీరిని అభినందించారు.

# తిర్మన్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

- చైర్మన్‌గా ధర్పల్లి ప్రభాకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



నూతనంగా ఎన్నికన వీడీసీ కార్యవర్గం

ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ని గురువారం ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీకి చైర్మన్‌గా ధర్పల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్‌లుగా మేకల శేఖర్, జర్గు రాజన్న, క్యాషియర్‌గా బిరిష్ శేట్టి ఎన్నికయ్యారు.నూతన కమిటీ సభ్యులుగా అన్నారం శేఖర్, కలిగోట సతిష్, శెట్టి గంగారాం, కంజర ప్రసాద్, గండ్ల సాగర్, అసాది సాయిలు, వీర ముష్టి ప్రశాంత్, పులుసు సంతోష్, అబ్బగోని శేఖర్ గౌడ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే, డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,ఎంపి ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యుల సహాయ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.ప్రజలకు ఎదైన అవసరాలు ఉన్న వారి సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా కృషి చేస్తామని వారన్నారు.తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవం చేసిన కుల సంఘాల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గత గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తమ హయాంలో చేసిన అభివృద్ధి, జమా ఖర్చుల వివరాలను నూతన కమిటీకి అందజేశారు.

## ప్రజాప్రతినిధులకు సన్మానం



ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-ఏర్గట్ల

ఎంపీపీ, జడ్పీటీసీ,వైస్ ఎంపీపీ , ఎంపీపీటీసీలు, కోఆప్షన్ మెంబర్ పదవీకాలం ముగియడంతో ఏర్గట్ల మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో గురువారం వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...ప్రజా ప్రతినిధులైన ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ , వైస్ ఎంపీపీ సల్ల లావణ్య, ఎంపిటీలు జక్కని మధు సూధన్, ఆడేం సవిత గంగాప్రసాద్, బొల్లి శంకర్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్‌ల పదవీ కాలం ముగియడంతో వారికి మా కార్యాలయం తరపున సన్మానం చేశామని, వారు ప్రజలకు అందించిన సేవలు అమోఘమని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... గడిచిన ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేయడం మా అదృష్టం గా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శివ చరణ్, ఎంఈఓ ఆంధ్రయ్య, ఏఓ అబ్దుల్ మాలిక్, ఏపీఓ వెంకటేష్ , కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

వర్షాకాలంలో గాలివాన, చెట్లు కొమ్మల కారణంగా పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరమ్మతులు చేపడుతున్నారని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా అప్పుడప్పుడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని త్వరలోనే విద్యుత్ కోతలు లేకుండా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని, పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ తెలిపారు.

## తెలుగు ఉపాధ్యాయులను నియమించండి

- ఎంఈవోకు కేలూర్ గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని హెచ్ కెలూరు గ్రామంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు మరాఠి మీడియం నుంచి తెలుగు మీడియం చదువుల బోధన కోసం ప్రభుత్వం 2019లో ఉత్తర్వులు జారీచేసిందని కానీ తెలుగు మీడియం ఉపాధ్యాయుల నియామకం గత ఐదు సంవత్సరాల కాలంగా చేపట్టడంలేదని గ్రామస్తులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాలయానికి తరలివచ్చారు. మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు బి.హనుమాన్లు మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్ ఫోన్ చేసి సమస్యను విన్నవించారు. సమస్యను పరిష్కరిస్తానని ఎంఈవో తెలిపారు.

## సహకరించిన అందరికీ ధన్యవాదాలు

- ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తనపై నమ్మకముంచి కమ్మర్‌పల్లి-2 ఎంపీటీసీ సభ్యునిగా గెలిపించిన గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని కమ్మర్‌పల్లి-2 ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్ అన్నారు. గురువారం ఆయన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం నవతెలంగాణ తో మాట్లాడారు. ఎంపీటీసీ కావడానికి రాజ్యాంగం ద్వారా హక్కు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయా సాధనలో నావంతు కృషి చేశానన్నారు. ఎంపీటీసీ గా తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించి, సానుకూలంగా స్పందించి విలువైన సలహాలు అందించిన అధికారులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజాసేవలో ప్రయాణం కొనసాగిస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పాటుపడుతానని అన్నారు. మండల, గ్రామ ప్రజలకు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారం ఎప్పుడు ఇదేవిధంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

జనతా దళ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలో పార్టీ బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయం వద్ద మొక్కలు నాటారు. రెండు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్, ప్రధాన కార్యదర్శి మీసాల చందు,మండల కార్యదర్శిలు భూసం సత్యనారాయణ, జమిలిగిరి సాయికిరణ్ , నాగంపేట్ మాజీ ఎంపిటిసి ముత్యంరెడ్డి, అధ్యక్షులు రామ్ కిషన్ , మగ్గిడి లింగన్న, నర్సయ్య ,బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పలువురిని సన్మానించిన కాంగ్రెస్ యువజన నాయకులు



సన్మానించిన నాయకులు

**నవతెలంగాణ-వర్ని**

జడ్పీటీసీ పదవీకాలం పూర్తి కావడంతో కాంగ్రెస్ పార్టీ చందూర్ జడ్పీటీసి జడ్పీ ఫోరమ్ మండల లీడర్ అంబర్ సింగ్‌ను ఘన్‌పూర్ గ్రామ యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవిలో ఆయన చేసిన సేవలు ఎంతో అభినందనీయమని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని పదవులు చేపట్టి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గైని సాయిలు, ఉపాధ్యక్షులు గోని బాలరాజు, సలహాదారులు సాయికృష్ణ, కృష్ణ, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం

- కెన్నడి పాఠశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం



**నవతెలంగాణ-కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెన్నడి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ బ్యాగ్ వలన ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనర్థాలను వాల్‌పోస్టర్స్, ఫ్లకార్డ్స్‌లను ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోవడానికి ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం ఒక కారణమని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. పర్యావరణాన్ని మనం కాపాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగులకు బదులు ప్రత్యామ్నాయ మార్గాల వైపు ప్రజలు వెళ్లాలని ఆ దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అందులో దుకాణదారులకు ప్లాస్టిక్ రహిత బ్యాగులను అందజేశారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

- అక్రమ అరెస్టు ఖండించండి
- పిడిఎస్‌యు

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, యూజీసీ నెట్ పేపర్ లీకేజీల అమ్మకాల మీద బంద్‌ను శాంతియుతంగా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టును ఖండించాలని పిడిఎస్‌యూ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదరులు శివకుమార్, రాజేందర్ అన్నారు. గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్, నేట్ లీకేజీ లకు పాల్పడ్డ వారిని శిక్షించాలని, నామమాత్రపు సిబిఐ ఎంక్వయిరీలు ఆపాలని డిమాండ్ చేశారు. వెంటనే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బేషరతుగా విద్యార్థి నాయకులను ఎటువంటి కేసులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థి నాయకులను ఎట్ల బడితే అట్లా తెలంగాణ ఆర్ట్స్ కళాశాలలోని రెండు అంతస్తుల నుండి పోలీసులు గుంజుకపోవడం సరైంది కాదని తెలిపారు.

**నిజామాబాద్‌సిటీ :** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) ఆధ్వర్యంలో జులై 4న దేశవ్యాప్త కేజీ నుంచి పిజీ బంద్ పిలుపులో భాగంగా బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ నిజామాబాద్ నగర కార్యదర్శి గోపాల్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీ నిరసిస్తూ ఎన్‌టీఏను రద్దు చేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, నీట్ పరీక్షలపై జరిగిన అవకతవకలపై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని అన్నారు. ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విసిల పోస్టులు భర్తీ చేసి యూనివర్సిటీ అభివృద్ధికి తక్షణమే నిధులు విడుదల చేయాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగులో ఉన్న 7100 కోట్ల స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలనే డిమాండ్లతో తలపెట్టిన విద్యాసంస్థల బందుకు అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సహకరించారు. వారికి ప్రత్యేక విప్లవ ధన్యవాదాలు అని అన్నారు. అట్లాగే ప్రభుత్వ విద్యాసంస్థల పాఠశాలల తరగతులను బహిష్కరించి నిరసనలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో గణేష్, యశ్వంత్, సత్యం, విలాస్, రాజు, సంపత్ శ్రీకాంత్ , తదితరులు పాలుగొన్నారు.

**జక్రాన్‌పల్లి :** విద్యార్థి సంఘం నాయకుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నామని ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు గురువారం అన్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని , దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతకి వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా నిజామాబాద్ నగరం, ఆర్మూర్ పట్టణములో విద్యాసంస్థలను బంద్ చేయడానికి వెళ్ళిన పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ , బి. ప్రిన్స్, నరేందర్, రాజేష్, చెర్రీ, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం సరికాదని, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థి విద్యార్థులకు విధానాలు విడనాడి, నేటి విద్యార్థులు రేపటి భావి భారత నేతలని విషయాన్ని అర్థం చేసుకొని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అరెస్టులను ఐఎఫ్టియు, అరుణోదయ, ఏఐకేఎంఎస్ సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.



ఆర్మూర్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

**ఆర్మూర్ :** విద్యాసంస్థల బంద్ విజయవంత మైందని, అక్రమ అరెస్టులను ఖండించాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులుఎం.నరేంధర్ అన్నారు. నీట్ పరీక్షలను రద్దు చేసి మరలా నిర్వహించాలని ఎన్టిఏ బోర్డును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంత మైందన్నారు. నెల రోజులుగా నీటి పరీక్షల పేపర్ల లీకేజీ పై విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఉద్యమాలు చేస్తున్న నేటికీ కనీసం బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలని నడిరోడ్డుపై పడేసే విధంగా పేపర్ లీకేజీ చేయడంపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనంగ ఉండడం సిగ్గుచేటని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో 30 నుండి 50 లక్షల పైచిలుకు పెట్టి పేపర్లు లీకేజీలు పాల్పడుతున్నారని, అందులో బిజెపికి సంబంధించిన మంత్రుల హస్తముందని వారు ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ పాల్పడ్డారని లీకేజీ చేసిన వారే ఒప్పుకోవడం జరిగిందని, నీట్ పరీక్ష ఎందుకు రద్దు చేయడం లేదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బోర్డు పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని, ఆబోర్డును రద్దు చేయాలని యధావిధిగా నీట్ తదితర పరీక్షల నిర్వహణ పూర్తిగా రాష్ట్రాలకు బాధ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్మూర్ డివిజన్ నాయకులు చోటు పిడిఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్, ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు శ్రావణ్, పిడిఎస్యు నాయకులు అరవింద్, బిరుగొండ, చిన్న రామ్, విజయ్, అసిఫ్, వెంకటేష్, ప్రకాష్, రాహుల్, బన్నీ, నగేష్, శ్రీనాథ్, లక్ష్మణ్, భార్గవ, జంపాల, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆర్మూర్ :** మే 5న ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన నీట్-యూజీ 2024 ఎంట్రన్స్‌లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) శాశ్వతంగా రద్దు చేయాలని, జాతీయ స్థాయి పరీక్ష విధానాన్ని రద్దు చేసి, రాష్ట్రాల పరిధిలోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిల భారత విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా ఆర్మూర్ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. అనంతరం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎస్. దుర్గాప్రసాద్, ఏరియా ప్రధాన కార్యదర్శి డి నిఖిల్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని అన్నారు. నీట్ పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ ప్రజా ప్రతినిధుల హస్తం ఉన్నదని. అందుకే విచారణ చేయడానికి వెనకడుతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలో బిహార్, యూపీ, గుజరాత్‌లో రూ.34 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు. నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందని స్పష్టంగా అర్థం అవుతున్నదని అన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్లకు కట్టినట్టుగా అర్థమయితున్నదని అన్నారు. నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థులకు, దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్యు ఏరియా నాయకులు సిద్ధూ, బీరుగొండ, వసంత్, అరవింద్, రాములు, లక్ష్మణ్, జంపన్న, అరవింద్, బాలు, తదితరులు పాల్గొన్నారు

**బాల్కొండ :** నీట్ పరీక్షలను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని ఎన్టిఏ బోర్డును రద్దు చేయాలని దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సందర్భంగా బాల్కొండ మండల కేంద్రంలో విద్యాలయాలు స్వచ్ఛందంగా బందు చేశారని పిడిఎస్‌యూ ఏరియా ప్రధాన కార్యదర్శి డి నిఖిల్ అన్నారు. కార్యక్రమంలో ఏరియా నాయకులు సిద్ధూ, రామ్ లక్ష్మణ్ జంపన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**సిరికొండ :** మండల కేంద్రంలో ముఖ్యుల సమావేశం నిర్వహించారు అనంతరం ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి మార్క్స్ మాట్లాడుతూ నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని , ప్రభుత్వ పాఠశాలల మూసివేత కి వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా నిజామాబాద్ నగరం, ఆర్మూర్ పట్టణంలో విద్యాసంస్థలను బంద్ చేయడానికి వెళ్ళిన పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, బి. ప్రిన్స్, నరేందర్, రాజేష్, చెర్రీ, విద్యార్థి సంఘాల నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అరెస్టులను ఐఎఫ్‌టీయూ, అరుణోదయ, ఏఐకేఎంఎస్ సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు

**ఏర్గట్ల :** నీట్ పేపర్ లీకేజీ పట్ల కేంద్ర ప్రభుత్వం అలసత్వం వీడి దోషులను కఠినంగా శిక్షించాలని మండలానికి చెందిన ఎస్. ఎస్.యూ.ఐ నాయకులు మునీరోద్దీన్ , రొక్కెడ సంజీవ్, దండేవోయిన సాగర్ , రాజేష్ విద్యా సంస్థలను బంద్ చేయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీట్ పరీక్ష పేపర్ లికేజ్ చేసి, విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న వ్యక్తులను పట్టుకుని, కేంద్ర ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించి, విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు.

## తైబజార్ వేలంపాట వాయిదా

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

మండలంలోని గోపాల్‌పేట్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించిన తైబజార్ వేలం పాట వాయిదా పడినట్లు పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 3 లక్షల 95000 కాగా 2 లక్షల 70 వేల వరకు వేలం రావడంతో తిరిగి సోమవారానికి వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## కామారెడ్డి పట్టణ అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా నస్కంటి శ్రీనివాస్ గుప్తా

- కార్యదర్శిగా గోనె శ్రీనివాస్

**నవతెలంగాణ-కామారెడ్డి**

కామారెడ్డి పట్టణ అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితి అధ్యక్షుడిగా విశ్వనాధుల రాజేందర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ మాజీ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ 103/ఏ రీజనల్ చైర్మన్ విశ్వనాథుల మహేష్ గుప్త, కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ కోశాధికారి గోవింద భాస్కర్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ అభివృద్ధికి, అన్నప్రసాద సేవాసమితికి మేము సైతం ముందుంటామన్నారు.

## మండల ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్

**నవతెలంగాణ-ధర్పల్లి**

మండల ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా యం.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయంలో ఎంపిడిఓ బాలకృష్ణ, మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితోపాటు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డు కొమరయ్యకు నివాళ్లు

**నవతెలంగాణ-ఆర్మూర్**

సీపీఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో శాస్త్రి నగర్‌లోగల పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్యలు మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య రజాకారులు, భూస్వాముల ఆగడాలపై వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అగ్గి రాజేశారని అన్నారు. కూలి రేట్లు పెంచాలని పేదలకు భూములు పంచాలని రజాకార్లకు వ్యతిరేకంగా పెట్టి చాకిరి నిర్మూలించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ప్రజా పోరాటాల నిర్వహించడం జరిగిందని అన్నారు. జూలై 4న విసునూరు ఇలాఖాలోని కర వెండి గ్రామంలో ప్రారంభమైందని, రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ గడి ముందుకు ప్రదర్శన నిర్వహించగా ప్రదర్శన కారులపై కాల్పులు జరుపగా దొడ్డి కొమరయ్య తుపాకి గుళ్ళకు బలయ్యాడని అన్నారు.ఎ భూస్వాముల గుండాల నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రజలు గొడ్డలి, పారా, ఒడిసెలు లాంటివి పట్టుకొని పోరాటాన్ని నిర్వహించారని అన్నారు పేదల కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన దొడ్డి కొమరయ్య పూర్తితో పేద ప్రజల సమస్యల పరిష్కారానికై ఇళ్ల స్థలాలు దక్కేవరకు ప్రజలను చైతన్యం చేయటానికి సిపిఎం ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు రవి, సుజాత, కుల్దీప్ శర్మ, చింటూ, శ్రావణ్ కుమార్, బంటి ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**నవతెలంగాణ-బోధన్**

ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా వారికి పాన్‌గల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్ వైజర్ సుజాత మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలలో అపరిశుభ్రమైన వాతావరణం లేకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు ఎలా ప్రబలుతాయో విద్యార్థులకు వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కిశోర్ కుమార్, ఏఎన్ఎంలు శాంత, రమాదేవి, శోభ, లక్ష్మీనర్సయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్గంలో అల్లూరి సీతారామరాజు జయంతి

**నవతెలంగాణ-రెంజల్**


మండలంలోని బోర్గం గ్రామంలో అల్లూరి సీతారామారాజు 127వ జయంతి వేడుకలను సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా మార్క్సలైన్ నాయకులు గురువారం సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేశారు. మన్నెం గూడెంలో జన్మించిన ఆయన బ్రిటిష్ పారదోలిన యోధుడని వారు కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు పుట్టినడిపి నాగన్న, పార్వతి రాజేశ్వర్, మండల అధ్యక్షులు వడ్డానం, ఉపాధ్యక్షులు పెద్దులు, పోశెట్టి, ప్రధాన కార్యదర్శి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# 10ఎకరాలు ఉన్న రైతులకు రైతుభరోసా ఇవ్వాలి

- ప్రభుత్వానికి రైతుల విన్నపం
- ప్రత్యేక మహాజన సభలో ఏకగ్రీవ తీర్మానం

**నవతెలంగాణ-ఎడపల్లి**

10 ఎకరాలలోపు వ్యవసాయ భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని రైతులు, అధికారులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. స్థానిక సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి అధ్యక్షతన సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుబంధు పథకం, రైతు భరోసా పథకంపై రైతుల నుంచి డిసిఓ శ్రీనివాసరావు, సహకార సంఘం సిబ్బంది సలహాలు సూచనలను రైతుల నుంచి సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, సహకార సంఘం డైరెక్టర్లు, తమ అభిప్రాయాలను సభా దృష్టికి తెచ్చారు. 10 ఎకరాల కన్నా పైగా ఉన్న రైతులకు రైతుబంధు, రైతుభరోసా పథకం వర్తించవద్దని, అలాగే పదావు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేయొద్దని రైతులు సభలో అధికారుల దృష్టికి తెచ్చారు. పంటలు పండించే రైతన్నలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిసిఓ శ్రీనివాస్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధర ఇచ్చేందుకు కసరత్తు చేస్తుందని ఆయన అన్నారు. కొంతమంది రైతులు కౌలు రైతులకు, సొంత వ్యవసాయ భూములు ఉన్న రైతులకు రైతు బీమాను అమలు చేయాలని, ఏదైనా ప్రమాదం జరిగితే ఆ రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటున్నట్టు రైతులు గుర్తు చేశారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయాలని రైతులు సభ దృష్టికి తేగా అందుకు డిసీఓ శ్రీనివాసరావు, సహకార సంఘం అధ్యక్షులు మల్కారెడ్డి, డైరెక్టర్లు, తాజా మాజీ జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత, రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. జెడ్పి తాజా మాజీ ఉపాధ్యక్షురాలు రజిత మాట్లాడారు. తాను జెడ్పి ఉపాధ్యక్షురాలుగా ఉన్నంతకాలం 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు, సిడిపి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయించుకుని ఎడపల్లి మండల అభివృద్ధికి కృషి చేసినట్లు ఆమె గుర్తు చేశారు. అనంతరం డిసివో శ్రీనివాస్ రావుకు, జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత ఎల్ల యాదవ్ దంపతులకు సహకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రామేశ్వరరావు, కార్యదర్శి రాజారాం, సహకార సంఘం ఉపాధ్యక్షులు గాంధారి అనిల్ రెడ్డి, సంఘ సభ్యులు చేపూర్ నగేష్‌గౌడ్, రాములు నాయక్, బర్దిపూర్ ప్రవీణ్, పరశురామ్‌గౌడ్, మొద్దోల్ల సురేష్, కమలాకర్‌రెడ్డి, రైతులు ఫర్టిలైజర్ హైమద్, పెసర ఆంజనేయులు బంజ కామప్ప పండరినాథ్ శంకర్‌గౌడ్, సహకార సంఘం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక సభలో మాట్లాడుతున్న పలువురు

## పదవి కాలం ముగిసినా..

# ప్రజాసేవలో ముందుంటాం

- ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపీటీసీలకు ఘనంగా వీడ్కోలు

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

పదవీ కాలం ముగిసిన ప్రజాసేవలో ముందుంటామని ఎంపీపీలు, జడ్పీటిసిలు, ఎంపీటీసీలు తెలిపారు. గురువారంతో వారి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో పలు మండలాల్లో ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపీటీలకు వీడ్కోలు సభలు నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు.

**లింగంపేట్ :** మనం చేపట్టిన పదవులు శాశ్వతం కాదని ప్రజలకు నిరంతరం సేవలందిస్తానని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీటీసీ, ఎంపీపీలకు పదవీకాలం ముగియడంతో వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవలందిస్తానని వారి సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఐదు సంవత్సరాలలో అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు కలిసి సమిష్టిగా సహకారాలు అందించారన్నారు. ఎంపీటీసీలు సైతం అభివృద్ధికి సహకరించారన్నారు. ప్రజలు సేవ చేసే వారిని మర్చిపోరని వచ్చే ఎన్నికల్లో సైతం ప్రజలు తిరిగి పట్టం కడతారన్నారు. అనంతరం మండల పరిషత్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసిలకు శాలువాలు కప్పి మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీపీ గరీబునిస, వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, ఎంపీడీవో నరేష్, సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ అబ్బగౌడ్, స్థానిక ఎంపిటిసి సమీనిసా, పతియోద్దీన్, సూపరిండెంట్ పవన్, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ప్రజాపతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**మద్నూర్ :** ఉమ్మడి మండల ఎంపీపీ వాగ్మారే లక్ష్మీబాయి మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవి కాలం ముగిసినందున ఎంపీపీ దంపతులకు అధికారికంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఎంపీడీవో రాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. అనంతరం ఎంపీపీ కుటుంబ సభ్యులు ఎంపీడీవో కార్యాలయ అధికారులకు ప్రత్యేకంగా సన్మానించారు. ఎంపీడీవో రాణి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్ తదితరులకు శాలులతో సన్మానించారు. ఈ సందర్భంగా పదవి కాలంలో అన్ని రకాలుగా సహకరించినందుకు ఎంపీపీ కుటుంబ సభ్యులు అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.పదవి కాలం ముగిసినా.. ప్రజాసేవలో ముందుంటానని తాజా మాజీ ఎంపీటీసీ బోన్లవార్ సాయిలు అన్నారు. ఎంపీటీసీల పదవీకాలం ముగిసినందున ఎంపీటీసీలందరికీ మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి రాణి, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీడ్కోలు సభలో ఘనంగా సన్మానించారు.

**ఐదేళ్లకాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశాం..**

ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీపీ వాగ్మారే లక్ష్మీబాయి జెడ్పిటిసి అనిత పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ.. ఐదేళ్ల పదవీకాలంలో ప్రజలతో మమేకంగా కలిసిమెలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి మండల అభివృద్ధికి కృషి చేశామని వారు తెలిపారు. సభలో మండలానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధుల పదవికాలం ముగిసింది, అధికారుల పాలన కొనసాగడంలో కూడా మీరంతా ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ వీడ్కోలు సన్మాన సభలో ఎంపీడీవో రాణి, ఎంపీఓ వెంకట నరసయ్య, మండల తహసీల్దార్, ఎండి ముజీబ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు, తాజా మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



లింగంపేట్: ప్రజాప్రతినిధులను సన్మానించిన అధికారులు

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT NIZAMABAD.**
**O.S. NO. 9 of 2024.**

**Between:-**
Chinnadoddi Mamatha ...**Plaintiff**
**And**
Sugandham Laxmi & others ...**Defendants**

**To,**
**D4:-** Nirmal Shravan Kumar S/o. Nirmal Narsaiah, Age: 40 years, Occu:- Business, R/o. H.No-: 3-10-370, Opp: P.F, Office Lane, Chandranagar, Nizamabad.
**D5:-** Kyasaram Gangareddy S/o Kyasaham Narsareddy Age: 45 years, Occu: Business, C/o. Laxminarsimha Traders, Sugandhan complex, Kotagally Nizamabad.

Whereas the plaintiff has filed a suit for Partition and Separate possession U/o VII, Rule 1&2 of C.P.C. r/w Section 26 of C.P.C. against you and Same was posted for your hearing and written statement on **25-07-2024.**

Take notice / Summons for settlement of issues, that in the above case, if any objections or claims for above Suit you are directed to appear before this Hon'ble Court on 25-07-2024 at 10:30 A.m., either in person or through a counsel duly authorized, failing Which the above subjected matter will be heard and decided as per Law.

**// BY ORDER OF THE COURT //**
**E. Bhageecharan.**
**Advocated, Nizamabad**